# అప్సరస....!

రచన:
శ్రీ సుంకర భాస్కరరావు.

రాత్రి పదిగంటలు అయింది. కాఫీ హౌస్ నుండి బయటకి వచ్చాడు కుమార్. చల్లని వెన్నెల మనసు ఇవాళ ఎంతో తేలికగా వుంది. ఏదో పెద్దబరువు దిగినట్లు...ఏదో తెలీని రిలీఫ్...మనసులో ఏదో ఉల్లాసం...ఎన్నాళ్ళయిందో ఇలాంటి అనుభవంపొంది...

పెదాలమధ్య 'కూల్' సిగరెట్ వెలుగుతుంది. ఇవాళ కాఫీ హౌస్‌కి రావడమే మంచిదయింది. చిన్ననాటి మిత్రుడు రావు కనిపించాడు. ప్రసిద్ధపత్రిక 'మల్లెలు'కి సంపాదకుడట. తన కలంపేరు వినగానే తన రచన అన్నీ చదువుతున్నా నన్నాడు. తనని ఒక కథయిమ్మని కోరాడు. వందరూపాయలు రాయల్టీ యిస్తానన్నాడు. ఎంత అభిమానం. ఎంత ఆదరణ. 'రేపు కథ తీసుకువెళ్తే వెంటనే వందరూపాయలు యిస్తాన్నాడు ఇస్తాడు.'

ఆలోచిస్తూ నడుస్తున్నాడు కుమార్. నిర్మలమైన శరచ్చంద్రుడు ప్రసరించే వెన్నెల ఎంతో అందంగా వుంది. చంద్రుడు ఎంత అందంగా వున్నాడు. చంద్రుని చూడగానే కుమార్‌కి అతని సతీమణి వాణి జ్ఞాపకం వచ్చింది.

వాణి... తెల్లని శరీరచ్ఛాయ. కోమలమైన ఆమె ప్రతి అంగానికి ఎంతో ఇంపు-సొంపు కలిగిస్తుంది...తీర్చి దిద్దిన ప్రతి అంగం బ్రహ్మదేవుని చాకచక్యానికి నిదర్శనంగా వుంది. నిజంగా ఆమె ఒక అప్సరస...శాపకారణంగా భూలోకంలో పుట్టి శిక్షని అనుభవిస్తుంది తన దగ్గర... వివాహమై ఇన్నేళ్లయింది. ఏనాడూ తను ఆమెను సుఖ పెట్టలేదు...తను ఒక దౌర్భాగ్యుడు! నిష్ప్రయోజకుడు!

రావుదగ్గర వందరూపాయలు తీసుకోగానే ముందుగా వాణికి ఒక మంచి చీర కొనాలి! పిల్లలకి బొమ్మలు డిన్నర్! పిక్చర్! జల్సా! ఒకరోజైనా ఆనందం అనుభవించాలి! ఒకనాడైనా నీలి మేఘాలు తొలిగిన నిర్మల చంద్రబింబాన్ని చూడాలి! వికసించిన ముఖపద్మాన్ని గాంచాలి!

సిగరెట్ చివరివరకూ కాలుతూవస్తుందేమో. కుమార్ పెదాలు చుర్రుమన్నాయ్! సిగరెట్ పీకతీసి దిగువ వేసి బూటు కాలితో తొక్కేశాడు. మెట్లు ఎక్కి తలుపుతట్టాడు. అరమూడిన సన్నగానున్న ఒక కోమలి తలుపు తెరిచింది. కుమార్ తను కోటుబటన్‌కివున్న గులాబీపువ్వుతీసి ఆమె జడలో వుంచాడు.

'ఆలస్యమయింది కదూవాణి! పిల్లలందరూ పడుకున్నారా?'

'అందరూ పడుకున్నారు. ఇప్పుడే భారతి వచ్చి వెళ్ళింది. సినిమాకు రమ్మంది. నేను రాలేననగానే తనూ తన ప్రోగ్రామ్ మార్చుకొని, కాస్సేపుమాట్లాడి వెళ్ళి పోయింది.'

'అలాగని తెలిస్తే నేను ముందుగానే వచ్చివుండేవాడిని చిన్ననాటిమిత్రుడు కనిపిస్తే కాస్సేపు మాట్లాడుతూ కూర్చున్నా!'

లోపలికి వెళ్ళి బట్టలు మార్చుకుని వచ్చాడు కుమార్. వాణి అలాగే నిల్చుంది.

'భోంచేశావా రాణీ?'

రాణి కుమార్ పిలిచే ముద్దుపేరు.

'లేదు! పదండి! వడ్డించే వుంచాను!'

కుమార్ నడిచాడు వాణి వెనుక! ఇద్దరూ కొద్దిసేపటికి భోంచేసి బయటకొచ్చారు. కుమార్ సిగరెట్ ముట్టించి కుర్చీలో కూర్చున్నాడు. తను రావుకు ఇస్తానన్న కథకు ప్లాట్ ఆలోచించసాగాడు.

× × ×

కిటికీ దగ్గర నిల్చుంది వాణి. శరచ్చంద్రుడు ప్రసరించే తెల్లని కాంతి వాణి కోమల పాలబుగ్గలపై పడుతుంది. చల్లగాలికి ఆమె ముంగురులు రెపరెపలాడుతున్నాయి. ఆమె ముఖంలో ఏదో ఒక తెలీని ఆకర్షణ! ఎంత అందంగా వుంది! అప్సరస అంటే ఇంత అందంగా వుంటుందిగాబోలు అనుకున్నాడు కుమార్ ఆమె ముఖంలోకి చూస్తూ. కాగితంమీద కథ హెడ్డింగ్ 'అప్సరస' అని పెట్టాడు.

తన ముఖంలోకి గుచ్చి గుచ్చి చూస్తున్న కుమార్‌ని చూడగానే వాణి బుగ్గలు సిగ్గుతో సొట్టపడ్డాయి. నవ్వుతూ 'రేడియో ఆన్ చెయ్యమంటారా?' అంది.

(తరువాయి 18వ పేజీలో)

భానుమతి కళ్ళ వెంట నీళ్లు కారుస్తూ, 'అతడు నమ్మకస్తుడే నాన్నా! మేమిద్దరం ఒకరి హృదయా లొకరికి ఇచ్చి పుచ్చుకున్నాం నాన్నా! పరీక్ష లవగానే వాళ్ళ తలిదండ్రుల్ని ఒప్పగించి నన్ను వివాహమాడ్తా నన్నాడు,' అన్నది.

\+ + +

వారం రోజులైంది, కాలేజీకి రావడము లేదు విశ్వం. భానుమతి కల్లడిల్లిపోతోంది. అతని రూము మేటు నడుగుతే ఊరి కెళ్ళాడని చెప్పాడు.

రెండురోజులకి పోస్టులో ఒక ఉత్తరము వచ్చింది భానుమతికి.

'భానూ!

అనుకోకుండా మా ఫాదర్ కి సీరియస్ గా వుంటే ఈ వూరు వదిలి వెళ్లక తప్పింది కాదు. కాని మా తండ్రి అవసాన దశలో వున్నారు. 'విశ్వం, నీ వివాహం చూసి ప్రాణాలొదుల్తా'నన్నాడు. నా మేనమామ కూతురు జయ పెళ్లికూతురుగా సిద్ధంగా వుంది. నీ విషయం చెప్పడానిక్కూడా అవకాశం లేదు. క్షమిస్తావు కదూ!

—విశ్వం!

భానుమతి హృదయం బ్రద్దలైంది. కళ్ళు తిరిగి పోసాగాయి. ఆపాద మస్తకం కంపించసాగింది. గర్భస్థ శిశువు వెక్కిరించింది. నిస్సహాయతతో, నిరుత్తరయై నేలపోయింది భానుమతి.

'భానూ!' అంటూ ఆమెను తల్లీ, తండ్రి పట్టుకొన్నారు.

× × ×

భానుమతి కళ్ళు వర్షాన్ని కురిపిస్తున్నాయి. తన పాపం తన్నే కట్టి కుడుపుతోందని ఆమె నిరంతరము దుఃఖమానసయై వుంటోంది.

ఏం చేస్తుంది-పాపం! ఆమె 'అబల!'

---

(13వ పేజీ తరువాయి)

భావనాలోకంలోనున్న కుమార్ జవాబివ్వలేదు.

వాణి రేడియో ఆన్ చేసింది. కుమార్ ఆలోచనలకి అంతరాయం కలిగింది. అయినా వాణి అందంలోని, ఆమె కంఠంలోని, ఆమె చలనంలోని ఏదో ఆకర్షణ అతని గొంతు నెత్తనిచ్చిందికాదు. ఆ డిస్టర్బెన్స్ని సహించగలిగాడు.

ఆలోచనాతరంగాల్లో మునిగి ఎప్పుడు నిద్రపోయాడో తెలీదు. లైటు అలాగే వెలుగుతుంది. రేడియో ఆఫ్ చేసివుంది. తను కుర్చీలో అలాగా కూర్చున్నట్లే వుండి, కళ్ళు మూసుకుని దీర్ఘాలోచన చేస్తున్నట్లే వుండి నిద్రపోయాడన్నమాట! లోపలినుంచి చిన్నమ్మాయి పద్మ ఏడుపు వినిపిస్తుంది.

కుమార్ లోనికి వెళ్ళాడు. పద్మ నిల్చుని కళ్ళు నలుపుకుంటూ ఏడుస్తుంది. పద్మ ముందు కూర్చుని వాణి చూపుడు వేలుతో బెదిరిస్తూ గట్టిగా పద్మని గదమాయిస్తుంది!

'వాణీ! మరీ అంత గట్టిగా గదమాయిస్తే అది జ్వరం పెట్టుకోదూ! ఎందుకంత కోపం!' అన్నాడు కుమార్.

'కోపము రాదూ! నిద్రపొమ్మంటే తను నిద్రపోదు! నన్ను నిద్రపోనియ్యదు! ఒకటే అల్లరి!' విసుగుదల, అసహనంతో కాస్త కోపంగానే అరచింది వాణి!

ఒక్కసారిగా కుమార్ కి వచ్చింది కోపం!

'ఏంటా అరుపులు! కాస్త నెమ్మదిగా చెప్పు!' అని గట్టిగా అరిచాడు కుమార్!

'మీ అరుపులు తగ్గించండి! ఇరుగుపొరుగువాళ్ళ నిద్ర పాడవకపోతే చాలు! నాకెలా అయినా పర్వాలేదు ఉదయంనుంచి సాయంత్రంవరకు ఇంటిపనులు-పిల్లలతో సరిపోతుంది. ఇక రాత్రికూడ ఇలా పిల్లలతో వేగుతూ వుంటాను.

'మీకేం! ఇంట్లోనుండి బయటపడ్డారంటే అంతా మర్చిపోతారు! నెలలతరబడి బయటకి కదలకుండా వీళ్ళతో వేగేదానిని నేనేగా!' కసిగా ఏడుస్తున్నట్లు అంది వాణి.

కుమార్ కాస్త చల్లబడ్డాడు.

'వాణీ! నేను మాత్రం బయట షికార్లు చేస్తున్నానా! ఆఫీస్ అయ్యాక సినిమాలకి వెళ్ళటంకూడ మానేసి, ఏదయినా Over Work చేసి ఎక్కువసంపాదన చేయటానికి ప్రయత్నిస్తున్నా? ఈ నిర్విరామ సాహిత్య కృషి అందుకేగా...'

వాణి పైట చెంగుతో కళ్ళుతుడుచుకో సాగింది. కుమార్ కి ఏమిజవాబు చెప్పాలో అర్థం కాలేదు.

మాట్లాడకుండా కుమార్ పద్మని తీసుకుని తనగది లోనికి వచ్చేశాడు. బెడ్ మీద పద్మని పడుకోపెట్టాడు. బిక్కముఖం వేసుకున్న ఆ పిల్ల నెమ్మదిగా కళ్లు మూసుకుంది.

కుర్చీలో కూర్చుని పేపర్ పేడ్ కలం చేతిలోకి తీసుకున్నాడు. కిటికీలోంచి కనిపిస్తున్న శరచ్చంద్రుడిమీద నల్లని కారుమేఘాలు ఆవరించాయి. హెడ్డింగ్ చదివి 'అప్సర' అని వుంది. ఆ పక్కని మూడు చుక్కలు పెట్టాడు. కాసేపు ఆగాడు. ఆలోచించి 'అప్సరప... భార్య' అని రాసి హెడ్డింగ్ పూర్తి చేశాడు. కథ వ్రాయటం ప్రారంభించాడు. ఇలాంటి రసాభాసంలో కథ పూర్తయ్యే దెప్పుడో వందరూపాయల సంపాదన నెప్పుడో!